ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పోర్చుగల్, స్లోవేకియా పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం లిస్బన్ చేరుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసా తదితరులతో సమావేశమవుతారు.
2. రిజర్వు బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ మూడు రోజుల సమావేశం ఈరోజు ముంబైలో ప్రారంభమవుతుంది.
3. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డెహ్రాడూన్ లో చింతన శిబిర్ 2025 సమావేశాలు ఈరోజు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాలకు ఆ శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షత వహిస్తారు.

-----------------------------

**PREZ- PORTUGAL VISIT**

పోర్చుగల్, స్లోవేకియా పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం లిస్బన్ చేరుకున్నారు. పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసాతో ప్రతినిధి బృందం స్థాయి చర్చలు జరుపుతారు. ప్రధాన మంత్రి లూయిస్ మోంటెనెగ్రో, పార్లమెంటు స్పీకర్ జోస్ పెడ్రో అగ్యుయర్ బ్రాంకోను కూడా రాష్ట్రపతి

కలుస్తారు. లిస్బన్ మేయర్ రాష్ట్రపతి గౌరవార్థం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. పోర్చుగల్‌లోని ప్రవాస భారతీయులతో, వివిధ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు చెందిన కొంతమంది భారతీయ పరిశోధకులతో కూడా రాష్ట్రపతి సమావేశమయ్యే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**RBI – MPC**

రిజర్వు బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ మూడు రోజుల సమావేశం ఈరోజు ముంబైలో ప్రారంభమవుతుంది. కీలకమైన వడ్డీ రేట్లు, రేపో రెట్ల విషయంలో నిర్ణయం తీసుకునేందుకు కమిటీ సమావేశం అవుతుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం కావడం ఇది మొదటి సారి. కాగా ప్రతి రెండు నెలలకోసారి ఐర్బీఐ ఏడాదిలో మొత్తం ఆరు సమావేశాలు జరిపి ద్రవ్య సరఫరా, ద్రవ్యోల్బణం పరిస్థితి మొదలైన స్థూల ఆర్థిక సూచికల ప్రకారం వడ్డీ రేట్లను నిర్ణయిస్తుంది.

**NSD**

---------------------------

**AMIT SHAH – JAMMU**

జమ్మూ ప్రాంతంలో ఉగ్రవాద పరిస్థితులను త్వరలో అదుపులోకి తీసుకువస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బిజెపి ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులకు హామీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తగిన సమయంలో పునరుద్ధరిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. కేంద్ర మంత్రి డాక్టర్

జితేంద్ర సింగ్ సమక్షంలో త్రికుట నగర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో 28 మంది బిజెపి ఎమ్మెల్యేలతో అమిత్ షా రెండు గంటల పాటు సమావేశం నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం అమిత్ షా నిన్న సాయంత్రం జమ్మూ చేరుకున్నారు. జమ్ము కశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో భద్రతా పరిస్థితిని సమీక్షించడానికి, భద్రతా సిబ్బందితో సంభాషించడానికి, కోట్లాది రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేయడానికి, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించడానికి అమిత్ షా జమ్ము కశ్మీర్ పర్యటనకు వెళ్లారు.

**NSD**

--------------------------

**WORLD HEALTH DAY**

ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది ప్రజలకు సంబంధించిన కీలకమైన ఆరోగ్య అంశాలపై అవగాహన పెంచేందుకు ఈ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థను 1948లో స్థాపించిన రోజైన ఏప్రిల్ 7వ తేదీ నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటారు. ఆరోగ్యవంతమైన ఆరంభాలు ఆశావాహమైన భవిష్యత్తులు అనే ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నారు.

**NSD**

--------------------------

**PM-WORLD HEALTH DAY**

ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నామని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది పునరుద్ఘాటించారు. ప్రజల

ఆరోగ్య సంరక్షణ, ప్రజల శ్రేయస్సు, తదితర అంశాలపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టిందని ప్రధానమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న సమాజానికి మంచి ఆరోగ్యం పునాది వంటిదని చెప్పారు. 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయంతో బాధపడవచ్చని అంచనా వేస్తున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కనీసం 10 శాతం నూనెను తగ్గించుకోవాలని, వ్యాయామాన్ని వారి జీవనశైలిలో భాగం చేసుకోవాలని నరేంద్ర మోదీ కోరారు.

**NSD**

**--------------------------**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------------

**SOCIAL JUSTICE - CHINTAN SHIVIR**

సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో ఈరోజు చింతన శిబిర్ 2025 ప్రారంభమవుతుంది. కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో సమానమైన, సమ్మిళితమైన సమాజ నిర్మాణ సాధన కోసం సామాజిక, విద్యా, ఆర్థిక సాధికారత కల్పించడానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడం పై ప్రధానంగా చర్చిస్తారు. కీలకమైన సామాజిక న్యాయ సంక్షేమ పథకాలను వివిధ రంగాల్లో

నిపుణులు, భాగస్వాములు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు సమగ్రంగా సమీక్షిస్తారు. వివిధ శాఖల మధ్య కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచి ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో సమ్మిళితంగా సమర్థవంతంగా అందేలా చూడడం పైన సదస్సులో దృష్టి సారిస్తారు.

**NSD**

---------------------------

**NAVAL COMMANDERS' CONFERENCE**

నౌకాదళ కమాండర్ల సదస్సు 2025 మొదటి సంచికలో భాగంగా రెండవ విడత సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో నౌకాదళ కమాండర్లు పాలనాపరమైన అంశాలు, వ్యూహాత్మక క్షేత్రస్థాయి పరిస్థితిపై చర్చిస్తారు. మొదటి విడత సదస్సు కర్ణాటకలో శనివారం నాడు జరిగింది. ద్వైవార్షికంగా జరిగే నౌకాదళ కమాండర్ల సదస్సు హిందూ మహాసముద్రం ప్రాంతంలో ప్రత్యేక భద్రత భాగస్వామిగా ఉన్న భారత్ పాత్ర గురించి చర్చించి ప్రాంతీయ, శాంతి భద్రత, సుస్థిరత సాధన కోసం భారత నౌకాదళం చేయగలిగిన కృషి గురించి చర్చిస్తారు.

**NSD**

---------------------------

**Asian Stock Markets**

ఆసియా స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ సుంకాలను సమర్ధించుకుంటూ, స్టాక్ మార్కెట్లో ఏదైనా సర్దుబాటు తాత్కాలికమేనని చెప్పడంతో నష్టం జరిగింది. ఈరోజు ప్రారంభ

వాణిజ్యంలో, జపాన్ నిక్కీ ఇండెక్స్ 7 శాతానికి, దక్షిణ కొరియా కోస్పి 4.8 శాతం, ఆస్ట్రేలియన్ బ్లూ-చిప్ స్టాక్స్ 6 శాతం పడిపోయాయి. తైవాన్ స్టాక్ ఇండెక్స్ కూడా ప్రారంభంలో 9.8 శాతం పడిపోయింది.

**NSD**

---------------------------

**SENSEX 1200**

బొంబాయి స్టాక్ ఎక్స్ ఛేంజ్ ఈ మధ్యాహ్నం సమయానికి మూడున్నర శాతం నష్టంతో లావాదేవీలు కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ ఎక్స్ ఛేంజ్ లు నష్టాల్లో నడుస్తుండడంతో ఆ ప్రభావం భారతీయ స్టాక్ ఎక్స్ ఛేంజ్ లపై పడింది. కడపటి వార్తలు అందే సరికి సెన్సెక్స్ 2 వేల 646 పాయింట్లు పడిపోయి, 72 వేల 719 పాయింట్ల వద్ద, జాతీయ స్టాక్ ఎక్స్ ఛేంజ్ నిఫ్టీ 853 పాయింట్లు పడిపోయి 22 వేల 051 పాయింట్ల వద్ద కొనసాగుతోంది.

**NSD**

---------------------------

**IMD – ALERT**

దేశంలోని పలు రాష్ట్రాలలో వేడిగాలులు వీస్తున్నందున భారత వాతావరణ శాఖ (IMD) ఢిల్లీకి ఎల్లో అలర్ట్, గుజరాత్‌కు రెడ్ అలర్ట్ హెచ్చరిక జారీ చేసింది. దేశ రాజధానికి రెండు రోజులు వేడిగాలులు వీచే అవకాశం ఉండడంతో IMD ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈరోజు గుజరాత్‌కు రెడ్ అలర్ట్ జారీ చేయగా, ఏప్రిల్ 8 నుండి 10 వరకు సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలలో తీవ్రమైన వేడిగాలులు వీచే పరిస్థితులు ఉంటాయని అంటూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఐదు రాష్ట్రాలలోని 21 నగరాల్లో

42 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశాలోని 21 నగరాల్లో మరింత వేడిగాలులు వీస్తాయని IMD సూచించింది.

**NSD**

--------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. సాయంత్రం ఏడున్నర గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. 153 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో గుజరాత్ టైటాన్ 16.4 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 153 పరుగులు చేసింది.

**NSD**

--------------------------

**PM MUDRA LOAN**

2015లో ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం కింద ఇప్పటివరకు 32 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన 52 కోట్లకు పైగా రుణాలు మంజూరు అయ్యాయి. కార్పొరేట్ యేతర, వ్యవసాయేతర, చిన్న, సూక్ష్మ సంస్థలకు పది లక్షల రూపాయల వరకు పూచీకత్తు లేని రుణాలను అందించడానికి ఈ పథకం అమలువుతోంది. ఈ పథకం కింద, మూడు రకాల రుణాలు అందిస్తున్నారు.

ఇందులో 50 వేల రూపాయల వరకు శిశు రుణం, ఐదు లక్షల రూపాయల వరకు కిషోర్, పది లక్షల రూపాయల వరకు తరుణ్ రుణాలు అందిస్తున్నారు.

**NSD**

---------------------------

**ISRAEL-US TALKS**

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఈ సాయంత్రం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వాషింగ్టన్ వైట్ హౌస్‌లో సమావేశం కానున్నారు. ఇటీవల ట్రంప్ ఇజ్రాయెల్‌పై విధించిన కొత్త సుంకాలు, హమాస్‌తో కొనసాగుతున్న బందీల విడుదల చర్చలు, సిరియాలో ఇజ్రాయెల్, తుర్కియే మధ్య ఉద్రిక్తతలు, ఇరాన్ దాని పరోక్ష ఉగ్రవాద వ్యవస్థను ఎదుర్కోవడానికి ఉమ్మడి చర్యలు తదితర కీలక అంశాలపై ఇరువురు నాయకులు చర్చించే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

-----------------------

**SHUKLA DP-I 07.04.2025**

**PM-WORLD HEALTH DAY**

On World Health Day, Prime Minister Narendra Modi reaffirmed his commitment to building a healthier world. In his message, he stated that the government will continue to focus on healthcare and invest in various

aspects of people's well-being. Mr Modi emphasized that good health is the foundation of every thriving society. Referring to a report, the Prime Minister highlighted that it predicts 44 crore Indians will be suffering from obesity by 2050. He urged everyone to reduce at least 10 percent of the oil in their food and encouraged making exercise a part of their lifestyle. Mr Modi said that these efforts will be a collective contribution of every citizen in the journey toward a Viksit Bharat.

**SAKLEN/0916**

**SHUKLA : PAWAN MP-I 07.04.2025**

**REV RBI - MPC**

A 3-day meeting of Reserve Bank of India's Monetary Policy Committee (MPC) will begin in Mumbai today to decide the key benchmark interest rates or repo rates. The meeting will be the first monetary policy meeting for the financial year 2025-26, which will determine the outcome of the key lending rates for the central bank, scheduled to be announced on Wednesday. RBI conducts the Monetary Policy Committee meeting every two months in a year, marking six meetings for a financial year where it decides on the interest rates based on multiple factors like money supply, inflation outlook, and other macroeconomic indicators.

More from our correspondent:

**(V/C- BHAVANA IN GNR MAIL, HIN,ENG)**

***"This meeting marks the first MPC session of the new fiscal year and comes shortly after the Union Budget 2025, which emphasized boosting consumption through income tax slab changes. Economists and market analysts will closely monitor the committee's decisions, particularly regarding any changes to the repo rate, which currently stands at 6.25percent. The MPC's stance will provide insights into the RBI's approach to balancing economic growth and inflation control in the upcoming fiscal year. BHAVANA, AAKASHWANI NEWS, MUMBAI."***

**BHAVANA/MUMBAI/MAIL/0704 HRS**

**SHUKLA MP-II**

**07.04.2025**

**ISRAEL-US TALKS**

Israeli Prime Minister Benjamin Netanyahu is set to meet with US President Donald Trump in the White House this evening. The two leaders

are expected to discuss several key issues, including the new tariffs recently imposed by Trump on Israel, the ongoing hostage negotiations with Hamas, potential tensions between Israel and Türkiye in Syria, and joint efforts to counter Iran and its proxy network. Netanyahu would become the first foreign leader to meet President Donald Trump in person following the imposition of sweeping new US tariffs. The visit is likely to focus on negotiations to remove those tariffs, as well as discussions on the Iran nuclear threat and the ongoing war in Gaza.

**NEELAM/IANS/NET/0733**

**IMD - ALERT**

India Meteorological Department (IMD) has issued yellow alert for Delhi and red alert for Gujarat as scorching heatwave conditions have gripped several states. IMD has issued yellow alert for heatwave conditions the two days for the national capital. A red alert has been issued for Gujarat for today, while an orange alert has been issued from April 8 to 10, with Saurashtra and Kutch regions facing severe heat wave conditions. 21 cities across five states have recorded temperatures above 42 degrees Celsius. IMD has predicted further heat wave conditions for 21 cities across Delhi, Rajasthan, Madhya Pradesh, Maharashtra, Gujarat, and Odisha. Other states including Bihar and Uttar Pradesh are also likely to witness scorching heat.

The heat in Rajasthan's Barmer has set new records. Yesterday, the maximum temperature was 45.6 degrees Celsius - the highest ever in the first week of April. The departure is 6.8 degrees above normal. An orange alert has been issued for Rajasthan for April 7 and 8, while a yellow alert has been issued for April 9 and 10.

Heat wave conditions are expected in isolated areas of Himachal Pradesh today. Haryana and Chandigarh may see similar conditions till 10th of this month.

President Droupadi Murmu arrived in Lisbon early this morning on the first leg of her state visit to Portugal and Slovakia. President Murmu will hold delegation level talks with her Portugal counterpart Marcelo Rebelo de Sousa. She will also meet Prime Minister Luis Montenegro and the Speaker of Parliament, Jose Pedro Aguiar Branco. The Mayor of Lisbon will also host

a special event in her honour. President will also meet members of Indian community in Portugal and she is likely to meet some Indian researchers from various universities and academic institutions. More from our correspondent:

**[V/C - POOJ P VARDHAN-LISBON - ]**

**<><><>**

Indian benchmark indices, the Sensex and Nifty, opened significantly lower this morning, dropping by more than three percent. The BSE Sensex fell **2,805** points to **72,559**, while the NSE Nifty slipped **879** points to **22,024** in early trade.

**<><><>**

Asian stock markets opened in a bloodbath today. The carnage came as US President Donald Trump defended his tariffs, saying any adjustment in the stock market will be temporary. Speaking about the falling markets, he said, the medicine can be necessary at times.

In early trade today, Japan's Nikkei index plunged more than 7 per cent, South Korea's Kospi was off 4.8 percent. Australian blue-chip stocks also sank 6 per cent. The Taiwan stock index also plunged 9.8 per cent at the open.

**<><><>**

Union Home Minister Amit Shah has assured BJP MLAs and senior party leaders that terror-related situation in the Jammu region will be brought under control soon. He reiterated Central Government’s stand on Statehood to Jammu and Kashmir that it will be restored at an appropriate time. Mr Shah held two hour-long meeting with all 28 BJP MLAs at party headquarters in Trikuta Nagar in the presence of Union Minister Dr Jitendra Singh. Mr Shah arrived in Jammu yesterday evening on a three day visit to Jammu and Kashmir to review the security situation, interact with security personnel and inaugurate and lay foundation stone of multi-crore projects virtually in the Union Territory and check on the progress of development work.

**MN** **DP-I** **07.04.2025**

**PM MUDRA LOAN**

Over 52 crore loans worth more than 32 lakh crore rupees have been sanctioned under Pradhan Mantri Mudra Yojana till date. The scheme was

launched in 2015 to provide collateral-free loans of up to ten lakh rupees to non-corporate, non-farm small and micro enterprises, aiming to facilitate financial inclusion and empower entrepreneurs. Under the scheme, three categories of loans are being provided. This include **Shishu** of loan up to 50 thousand rupees, **Kishor** upto five lakh rupees and **Tarun** upto ten lakh rupees.

Nearly 70 per cent of Mudra loans have been availed by women entrepreneurs, enhancing their financial independence and contributing to gender equality. The scheme has fostered a sense of self-reliance among marginalized groups by enabling them to sustain their livelihoods through entrepreneurship. SC, ST and OBC entrepreneurs have received over 50 per cent of all Mudra loans. Over the years, Mudra Yojana has reshaped India's entrepreneurial landscape, drawing global recognition as a model for financial inclusion.

**<><>DIPENDRA/1120 HRS**

**MN DP-I 07.04.2025**

**SENSEX 1200**

The Benchmark domestic equity indices, Sensex and Nifty, were trading over three and half per cent low in forenoon trade today triggered by sharp declines across global markets amid escalating trade tensions. The 30-share BSE Sensex nosedived 2,646 points to 72,719 and the NSE Nifty50 plummeted 853 points to 22,051, when reports last came in.

**<><><> AYUSHI/MM/1148 HRS**

**IPL CRICKET**

In IPL T20 Cricket, Gujarat Titans defeated Sunrisers Hyderabad by seven wickets in Hyderabad last night. Chasing a victory target of 153 runs, Gujarat Titans made 153 runs for the loss of three wickets in 16.4 overs. Skipper Shubman Gill unbeaten 61 was the top scorer for Gujarat Titans. For Sunrisers Hyderabad, Mohammed Shami scalped two wickets, while Pat Cummins took a wicket.

Earlier, Gujarat Titans have won the toss and opted to field first. Batting first, Sunrisers made 152 runs for 8 wickets in their stipulated 20 overs. For Gujarat Titans, Mohammad Siraj picked up Four wickets while Sai Kishore and Prasidh Krishna took two wickets each. Mohammed Siraj

was declared Player of the Match.

Today, Mumbai Indians will take on Royal Challengers Bengaluru at Wankhede Stadium in Mumbai. The match is scheduled to begin at 7:30 PM.

**SOCIAL JUSTICE - CHINTAN SHIVIR**

Ministry of Social Justice and Empowerment is organising a two-day Chintan Shivir 2025 from today at Dehradun in Uttarakhand. The focus of the Chintan Shivir is to advance the Ministry's mission of building a just and inclusive society by addressing barriers to social, educational, and economic empowerment.

This Conference will bring together domain experts and stakeholders from across the country to undertake a comprehensive assessment of key social justice and welfare initiatives. This event aims to foster convergence, improve coordination between the Centre and States, and ensure effective and inclusive delivery of government services at the grassroots level. The Conference will be chaired by Union Minister for Social Justice and Empowerment, Dr. Virendra Kumar.

**NAVAL COMMANDERS' CONFERENCE**

The second phase of First Edition of Naval Commanders' Conference 2025 will begin in New Delhi today. The four-day conference will facilitate deliberations on significant strategic, operational, and administrative issues among the top Naval Commanders. Phase I of the conference was held at Karwar in Karnataka Saturday. The Conference is the Apex level biannual event which is playing a pivotal role in emphasising India's role as a 'Preferred Security Partner' in the Indian Ocean Region (IOR), bolstering Indian Navy's contribution to regional peace, security, and stability. The second phase of the conference, will feature an extensive review of various aspects, including operations, logistics, human resource development, training, and administration. Senior military leadership, including the Chief of Defence Staff, Chief of the Army Staff, and Chief of the Air Staff, will also participate in discussions to enhance synergy between the three services. The Commanders will also engage with Foreign Secretary Vikram Misri and India's G20 Sherpa Amitabh Kant on issues related to foreign policy and international engagement. The Navy's ongoing efforts towards

modernisation, indigenisation, and self-reliance will be a key focus during the event, aligning with the Government's vision of 'Aatma Nirbharta'.